


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం






## కేసారం వాసి బత్తుల పూజిత మల్లేష్ కు వరించిన బుల్లెట్ బైక్





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహ వద్ద 12వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి, పోలగాని బాలు గౌడ్ హాజరై లక్కీడ్రా తీయగా సూర్యాపేట మండలం కేసారం గ్రామానికి చెందిన బత్తుల పూజిత మల్లేష్ దంపతులు బుల్లెట్ బైక్ ను గురువారం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత మూడు సంవత్స రాలుగా డ్రా తీస్తున్నానని ఈ ఏడాది 40 కూపన్లు తీసుకున్నానని గణనాథుని ఆశీ స్సులతో బుల్లెట్ బైక్ దక్కటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ లంబోదరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషా లతో ఆయురా రోగ్యాల తో ఉండాలని ఆకాంక్షించారు. గణేశుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకో వాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుల్లెట్ బైక్ దక్కించుకున్న పూజిత మల్లేష్ కు 26 కేజీల గణపతి లడ్డును ఉచితంగా అందజేశారు. గణపతి రెండో లడ్డూ కు నిర్వహించిన వేలం పాటలో 30 కేజీల గణపతి లడ్డు ను 33 వేలకు శ్రీరామ్ సాయి రాం సంధ్య దంపతులు దక్కించు కున్నారు. కార్యక్ర మంలో పీఎస్ఆర్ యూత్ గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు మురళి (చంటి) నరేష్, సైదులు, గణేష్, సాయి దీప్, మహేష్, నవీన్, వంశీ, ఈశ్వర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## మహా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి, ప్రముఖ యశోద హాస్పిటల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మహా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి చైర్మన్ మీలా మహాదేవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఈ నెల 27 ఆదివారం ఉదయం 9:30 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులచే ఉచిత కంటి పరీక్షలు, షుగర్, బిపి,2 డి ఇకో, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్, గుండె వైద్య పరీక్షలు, స్త్రీ వైద్య పరీక్షలు, ఎముకల వైద్య పరీక్షలు, రక్తనాళాల పరీక్షలు, జనరల్ కన్సల్టేషన్ నిర్వహిం చబడును అని తెలిపారు. కావున సూర్యాపేట పట్టణ చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి



భానుపురి /సూర్యాపేట టౌన్

గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని 46వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దంతాల సాయి నవీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ లో నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేశుని లడ్డు వేలం పాటలో గురువారం పూజారి మణికంఠ 30 వేల రూపాయలకు దక్కించుకున్నారు. దీంతోపాటు లక్కీ డ్రాలో రెండో లడ్డూను కూడా ఆయనే సొంతం చేసుకు న్నారు. విఘ్నేశ్వరుడు ప్రజలందరి విఘ్నాలు తొలగించి ప్రజలందరికీ సుఖసం తోషాలు ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవా లను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నామని నిమజ్జనం వేడుకలు ప్రశాం తంగా నిర్వహించుకోవాలని సూచించారు. పూజారి మణికంఠ మాట్లాడుతూ రెండు లడ్డూలు దక్కించుకోవడం పట్ల అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. దక్కించుకోవడం కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దంతాల వీరయ్య, నరేందర్ నాయుడు, రేపాల యాదగిరి, జీడిమెట్ల రాంబాబు, విశాల్, భరత్ రెడ్డి, మహేష్, కె, నరేందర్, సైదులు, రేవంత్, నితిన్, తన్వి, వెంకట సాయి, రఘు, సాత్విక్, రోహిత్, సాయి, అక్షయ్, పూజారి మణి, గూడూరి శ్రీనివాస్ అనిత, పూజారి జయ, చిట్టెం శెట్టి అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యుల కొరకే శ్రీ వాసవి రక్షణ కవచం

భానుపురి /సూర్యాపేట టౌన్



పేద ఆర్యవైశ్యుల కొరకు శ్రీ వాసవి రక్షణ కవచం ఏర్పాటు చేసినట్లు శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తం తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా ఆర్యవైశ్యుల నుండి ప్రతినెల 100 రూపాయలు సేకరించి ప్రతినెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి రూ. 10 వేల రూపాయల సహాయం చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు శ్రీ వాసవి రక్షణ కవచం లో స్వచ్ఛందంగా 175 మంది సభ్యులుగా భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. సూర్యాపేటకు చెందిన నీలా రాజ్యలక్ష్మి ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో తొంటి ఆపరేషన్ నిమిత్తం రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహకారం మొదటి నెల అందించినట్లు తెలిపారు.సుమారుగా 500 మంది సభ్యులుగా చేర్చి ప్రతినెల 50 వేల రూపాయలు 5 గురు పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించటమే దిశగా ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు.అట్టడుగు వర్గాన ఉన్న ఆర్యవైశ్యులను సహాయం చేసేందుకు శ్రీ వాసవి రక్షణ కవచం లో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సభ్యులుగా చేరి సహకరించాలన్నారు. ఆసక్తి గలవారు సెల్: 9848022520 కు ఫోన్ పే చేయాలని తెలిపారు.

## కనుల పండువగా కనకదుర్గమ్మ కు ఒడిబియ్యం మహోత్సవం





భానుపురి /సూర్యాపేట కల్చరల్

జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో గురువారం సూర్యాపేట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు లకుమారపు పద్మజ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మల్లీశ్వరి దేవాలయంలో అమ్మవారికి కనుల పండువగా ఒడి బియ్యం మహోత్సవం శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పాస్ట్ ప్రెసిడెంట్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల ఏదో ఒక దేవాలయంలో అమ్మవార్లకు సామూహికంగా అమ్మవార్లకు వొడి బియ్యం పోస్తు న్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్లు గుండా శ్రీదేవి, తెల్లాకుల శ్రీదేవి, దేవర శెట్టి ఉమారాణి, గుండా హేమలత, బ్రహ్మదేవర సరస్వతి, మిట్టపల్లి శ్రీదేవి, వనిత క్లబ్ సెక్రటరీ కక్కిరేణి అనిత, ట్రెజరరీ బెలిదే లక్ష్మి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంలోనూ విధుల్లో సూర్యాపేట జిల్లా పోలీసులు






భానుపురి/సూర్యాపేట టౌన్

అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ గణేష్ నిమజ్జనాల ప్రక్రియ ప్రశాం తంగా కొనసాగేందుకు సూర్యాపేట జిల్లా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. గణేష్ శోభా యాత్రలు, నిమజ్జనాల సందర్భంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోలీసు సిబ్బంది రహదా రులపై బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తు న్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, శోభాయా త్రలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపడు తున్నారు. భారీ వర్షంలోనూ విధులకు హాజరై ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న సూర్యాపేట జిల్లా పోలీసుల సేవాభావం అభినందనీయం. వర్షం కురి సినా. విధుల్లో మాత్రం విరామం లేదు

## సూర్యాపేట అభివృద్ధి కోసం బుల్లెట్ ట్రైన్ సాధించి తీరుతాం

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రానికి జాతీయ రహదారి 65ను సమాంతరంగా ఆనుకొని బుల్లెట్ ట్రైన్ సాధిం చేంత వరకు విశ్రమించేది లేదని పట్టణంలో పలువు రు ప్రముఖులు తెలిపారు. గురువారం సూర్యాపేట ధర్నా చౌక్ వద్ద బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్య ంలో నిర్వహిస్తున్న 42వ రోజు వర్షాన్ని లెక్కచేయ కుండా దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి కైనా స్పందించి మొదటి అలైన్మెంట్ను కొనసాగిస్తూ సూర్యా పేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాల ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమా లను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కమిటీ సభ్యులు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. దీక్షలో కూ ర్చున్న వారు,చలమల్ల నరసింహ,వెలుగు వనిత, బూర



వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు భూపతి రాములు గౌడ్, కందుకూరి యాదగిరి, ఎర్ర అఖిల్, నాగవెల్లి కరుణా కర్, రవీందర్ నాయక్, యర్కచర్ల శోభారాణి, గాలి రామకృష్ణ, తోట లక్ష్మి నరసింహారావు, పగిళ్ల వెంకన్న,లు కూర్చోగా సట్టు నాగయ్య, గుండు శ్రీనివాస్ గౌడ్,నల్లగొండ నాగయ్య లు పాల్గొని సంఘీభావం తెలిపారు

# వృద్ధులను కంటికి రెప్పలా చూసుకోవాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

సమాజానికి, కుటుంబానికి మార్గదర్శకులైన వయోవృద్ధులను గౌరవించి, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారం రోజుల పాటు నిర్వహించే వయోవృద్ధుల వారోత్సవాల గోడ పత్రికను గురువారం కలెక్టరేట్‌లోని వీసీ ఛాంబర్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంప కుండా, ఇంట్లోనే ఉంచుకొని ప్రేమగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు హితవు పలికారు. వృద్ధుల రక్షణ, ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ చట్టం గురించి వివరించారు. తల్లిదండ్రులను సరిగా చూసుకోకుండా నిర్లక్ష్యం చేసే పిల్లల స్థూల వేతనం నుంచి నేరుగా 15 శాతం లేదా గరిష్టంగా రూ.10 వేల వరకు కట్ చేసి, తల్లిదండ్రుల ఖాతాకు జమ చేసేలా కఠిన నిబంధనలు ఉన్నాయని స్పష్టం చేశారు. వృద్ధుల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, చట్టప్రకారం న్యాయం చేస్తున్నామన్నారు. సీనియర్ సిటిజన్లకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కేటాయించిన ఉచిత టోల్‌ఫ్రీ నంబర్ 14567 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

**-వారం రోజుల పాటు కార్యక్రమాలు**

సెప్టెంబర్ 24: వృద్ధుల శ్రేయస్సు, సాధికారత వారోత్సవాల ప్రారంభం, పోస్టర్ల ఆవిష్కరణ.

సెప్టెంబర్ 25: వృద్ధుల ఆరోగ్య, సంరక్షణ దినోత్సవం -- వృద్ధాశ్రమాలలో వినోద కార్యక్రమాలు, ఇండోర్ ఆటలు.

సెప్టెంబర్ 26: వృద్ధాశ్రమాల సామర్థ్య పెంపు -- సిబ్బందికి కనీస ప్రమాణాలు, సంరక్షణపై శిక్షణ మరియు తనిఖీలు.

సెప్టెంబర్ 28: సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత -- వృద్ధులపై వేధింపులు, మోసాలు, దోపిడీల నివారణపై అవగాహన.

సెప్టెంబర్ 29: తరాల మధ్య అనుబంధం -- పాఠశాలల్లో విద్యార్థులు, వారి తాతా-బామ్మలతో కలిసి ఆత్మీయ కలయికలు.

సెప్టెంబర్ 30: యాక్టివ్ ఏజింగ్, వెల్‌నెస్ మరియు ఇంటర్-జనరేషనల్ వాకథాన్.

అక్టోబర్ 01: జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వ హణ. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు సీతారామయ్య, జి.విద్యాసాగర్, ఎస్డీ హమీద్ ఖాన్, ఇరిగే కోటేశ్వరి, గజ్జల కృష్ణారెడ్డి, వినోద్ కుమార్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.




# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి






భానుపురి/సూర్యాపేట టౌన్

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారియర్స్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. జిల్లా కేంద్రంలోని 44వ వార్డు లో నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గురువారం నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేశుని లడ్డూ వేలం పాటలోకీర్తి వెంకటేశ్వర్లు పప్పీ టైలర్స్ 41 వేల రూపాయలకు దక్కించుకున్నారు. దీంతోపాటు లక్కీ డ్రాలో గణపతి రెండో లడ్డూను జి ఆర్ ప్రసాద్ వైన్స్ దక్కించు కున్నారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ఇస్రాయిల్, పాండురంగాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి వారియర్స్ యూత్ కమిటీ సభ్యులు సోహెల్, నిఖిల్, సాయి, విజయ్, లింగం, ఉదయ్, కోలసాయి,రంజాన్, అనాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సంతోషిమాత ఆలయ గణపతి విగ్రహం నిమర్జనం

భానుపురి /సూర్యాపేట కల్చరల్



గణేష్ నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని శ్రీ సంతోషిమాత ఆలయంలో ఏర్పాటు చేసిన బంక మట్టి వినాయకుని విగ్రహాన్ని నేడు నిమజ్జనం చేయనున్నారు. అందులో భాగంగా ఉదయం 9 గంటలకు గణపతి పూజ ఉదయం 10 గంటలకు హోమము, పూర్ణాహుతి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించారు.

## డీఎస్పీ భీమ్‌రెడ్డి బినామీల ఇళ్లల్లో సోదాలు



భానుపురి/హైదరాబాద్

అక్రమ ఆస్తుల కేసులో అరెస్టు అయిన డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డికి బినామీలుగా అనుమానిస్తున్న ఎనిమిదిమంది ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్, జహీరాబాద్ పది ప్రాంతాల్లో ఈ సోదాలు చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. భీమ్‌రెడ్డితో ఆర్థిక, ఇతర లావాదేవీలు ఉన్నట్లు అనుమానిస్తున్న వారి ఇళ్ల నుంచి పలు కీలక పత్రాలు, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బొమ్మ వెంకటేష్ అనే వ్యక్తి ఇంట్లో తనిఖీలు చేయగా రూ.1.35 కోట్ల అక్రమ నగదును గుర్తించామని వారు తెలిపారు. అంతేకాక భారీగా విదేశీ కరెన్సీని, సుమారు 14 లీటర్ల విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. అక్రమ మద్యం విషయాన్ని ఎక్సైజ్ శాఖకు తెలియజేశామని, ఎక్సైజ్ చట్టాల ప్రకారం సంబంధిత పోలీసులు కేసు నమోదు చేస్తారని తెలిపారు. భీమ్ రెడ్డి డీజీపీ కార్యాలయంలోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో పనిచేశారు. తెలంగాణ, కర్ణాటక వ్యాప్తంగా 16 ప్రాంతాలలో జరిగిన సోదాలలో రూ.200 కోట్లకు పైగా విలువైన స్థిరాస్తులు, చరాస్తులు బయటపడటంతో జూలైలో ఆయనను అరెస్టు చేసి చంచగూడ జైలుకు తరలించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనపై సెప్టెంబర్‌లో మనీలాండరింగ్ నిరోధక కేసు కూడా నమోదు చేసింది.

## ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తిపై బీఆర్ఎస్ బృందం పరిశీలన

ధర్మఘంట, సెప్టెంబర్ 24 మిర్యాలగూడ :

మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల లోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్దకు చేరుకున్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ యంమ్మెల్యే ల బృందం ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి, బొగ్గ నిల్వల పరిస్థితిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలోని బృందం గురువారం పరిశీలించింది. పోలీసులు జగదీశ్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలను ప్లాంట్‌లోకి అనుమతించడంతో వారు ప్లాంట్‌లోని యూనిట్లను పరిశీలించారు. రెండు యూనిట్లను షట్‌డౌన్ చేయగా, మిగిలిన రెండు యూనిట్లలో కేవలం 500 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతున్న పరిస్థితిని బృందం పరిశీలించింది.ప్లాంట్‌లో బొగ్గు కొరతను సాకుగా చూపుతూ మొత్తం ప్లాంట్ విఫలమైందనే ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అనంతరం ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని వారు విమర్శించారు. నిబంధనల ప్రకారం సుమారు 20 రోజులకు సరిపడా బొగ్గును ప్లాంట్‌లో నిల్వ ఉంచాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వం అవసరమైన స్థాయిలో బొగ్గును సమకూర్చడంలో విఫలమైందని ఆరోపించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్' పురస్కారం

భానుపురి/హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ అందజేసే ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంపికయ్యారు. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు (బీసీలు) , సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల పరిపాలనా వైఖరికి ప్రాధాన్యమిస్తూ ఈ గౌరవ పురస్కారాన్ని ప్రకటిస్తున్నట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ వెల్లడించారు.

**రైతు, బీసీ సంక్షేమ పాలనకు ప్రాధాన్యత..**

**జ్యూరీ ప్రశంసలు**

ఈ అవార్డు ఎంపిక ప్రక్రియలో ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్ , ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ సభ్యులుగా ఉన్న ఉన్నత స్థాయి జ్యూరీ వ్యవహరించింది. తెలంగాణను ప్రగతిపథంలో నడిపించడంలో సీఎం రేవంత్ రెడ్డి కనబరిచిన దూరదృష్టి, ప్రజాస్వామిక విలువల పట్ల ఆయనకున్న అపారమైన నిబద్ధతను జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది. ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్న పాలనకు గుర్తింపుగానే ఈ అంతర్రాష్ట్ర పురస్కారం దక్కిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**నేడు అవార్డు ప్రదానోత్సవం..**

**ఏఐసీసీ కీలక నేతల హాజరు**

ఆర్యదాన్ ముహమ్మద్ నాల్గవ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత ఘనంగా ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతితో పాటు విశేష ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. ఈ వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై, ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేయనున్నారు.

**ప్రజానేత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఏర్పాటు**



కేరళ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన సీనియర్ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడమే కాకుండా, వివిధ మంత్రి వర్గాల్లో నాలుగుసార్లు కీలక శాఖలకు మంత్రిగా సమర్థవంతమైన సేవలు అందించారు. అద్భుతమైన పార్లమెంటేరియన్‌గా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా, నిజాయితీ , లౌకిక విలువలకు మారుపేరుగా కేరళ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ఆయన స్మారకార్థం ఈ అవార్డును నెలకొల్పారు. అటువంటి మహనీయుడి పేరిట ఏర్పాటైన ఉత్తమ ప్రజా సేవకుడి పురస్కారానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎంపిక కావడం విశేషం.

# గణేష్ లడ్డూను దక్కించుకున్న బుద్ధ శ్రీనివాస్ గుప్తా






భానుపురి /సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద గణేష్ లడ్డూను వేలం పాటలోసూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, యువ వ్యాపారవేత్త, సమాజ సేవకులు,శివ సాయి మార్కెటింగ్ సోలార్ ఎనర్జీస్ (జాహ్నవి టౌన్ షిప్) బుద్ధ శ్రీనివాసు గుప్త రూ.66,516/- సొంతం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భముగా పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆర్యవైశ్య నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.